ఆచరణలోకి రాని బయోమైనింగ్

- కాగితాలకే పరిమితమైన చెత్త శుద్ధీకరణ పనుల ప్రక్రియ
- డంపింగ్‌యార్డులో పేరుకుపోతున్న చెత్త
- పరిసరాలు కంపుకొడుతున్నాయని ప్రజల ఆవేదన


డంపింగ్ యార్డులో చెత్త

మోత్కూరు : డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను శుద్ధీ చేసేందుకు చేపట్టిన బయోమైనింగ్ పనుల ప్రక్రియ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మున్సిపల్ కేంద్రంలోని లూర్దునగర్ కాలనీ వెనక భాగంలో గల 947 సర్వే నంబర్‌లో 4 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించారు. దీంతో మున్సిపల్ కేంద్రంలో ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా మున్సిపల్ సిబ్బంది సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అక్కడ పోగైన చెత్తను వివిధ గ్రేడ్‌లుగా వర్గీకరించి బయోమైనింగ్ ద్వారా శుద్ధీ చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని మున్సిపల్ కార్యవర్గం నిర్ణయించింది. ఇందులో భాగంగా డంపింగ్ యార్డ్‌కు తరలించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయో మైనింగ్ చేపట్టే పనుల నిర్వహణ కోసం 2022లో అధికారులు టెండర్లు పిలిచారు. సాగర్ మోటార్స్ ఏజెన్సీ టెండర్ దక్కించుకోవడంతో అదే ఏడాది డిసెంబర్‌లో బయో మైనింగ్ ప్రాసెస్ ప్రక్రియను పనులను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ప్రారంభించారు. అయితే ప్రారంభమైన కొద్ది రోజుల నుంచే సదరు కాంట్రాక్టర్ బయోమైనింగ్ పనులు చేపట్టకపోవడంతో ఆ పనులకు బ్రేక్ పడింది. అప్పటినుంచి డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ పనులు నిలిచిపోయాయి. దీంతో డంపింగ్‌యార్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుండడంతో సమీపంలోని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.

కాంట్రాక్టు రద్దు చేశాం



సాగర్ మోటార్ ఏజెన్సీ కాంట్రాక్ట్ సంస్థ బయో మైనింగ్ పనుల ప్రక్రియ చేపట్టలేక పోయింది. దీంతో పై అధికారులు సదరు కాంట్రాక్టు రద్దు చేశారు. త్వరలో కొత్త టెండర్ పిలిచి డంపింగ్ యార్డులో బయోమైని ంగ్ ప్రక్రియను మొదలు పెడతాం.

–సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు.

5 మెట్రిక్ టన్నుల చెత్త..

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డుల పరిధిలోని వ్యాపార, వాణిజ్య సముదాయాల నుంచి నిత్యం 5089 నివాస గృహాలు నుంచి నిత్యం 5 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరిస్తున్నారు. ఈ చెత్తను ఏరోజుకారోజు మున్సిపాలిటీ పరిధిలోని లూర్దునగర్ కాలనీ పరిధిలో గల డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు


కొసునం రాంరెడ్డికి గావెల్‌ను అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

చౌటుప్పల్ : ప్రపంచవ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సేవలు కొనసాగుతున్నాయని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఏరియా లీడర్ జగిని భీమయ్య అన్నారు. చౌటుప్పల్ లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడు కొసునం రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి తిరందాసు జగన్నాథ్, కోశాధికారి ఎండి.అతహర్‌పాషల ప్రమాణ స్వీకారోత్సవాన్ని సోమవారం లయన్స్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు సతీష్‌కుమార్, నాగమణిరెడ్డి, రవీందర్‌రావు, రాజలింగం, దాచేపల్లి ప్రకాష్, దశరథ,నాంపల్లి రమేష్, గోశిక కరుణాకర్, శ్రీనివాస్‌చారి, ఉప్పు ఆంజనేయులు, గాదె వినోద్‌రెడ్డి, కాంసెట్టి చంద్రశేఖర్, భాస్కర్, కటకం ప్రశాంత్, ప్రతాప్‌రెడ్డి, రాజు, తిరుమల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీరాం శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

పంట రుణాలపై రైతులకు అవగాహన

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో గ్రామీణ వికాస బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం పంట రుణాలపై రైతులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు నాగరాజు, లక్ష్మణ్ మాట్లాడుతూ పంట రుణాలను సంవత్సరం లోపు రెన్యువల్ చేసుకుంటే 7శాతం వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సంవత్సరం దాటిన తరువాత వడ్డీ శాతం రెట్టింపు అవుతుందన్నారు. రైతులు సకాలంలో క్రాప్ లోన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే మాఫీకి, లోన్ రెన్యువల్‌కు ఎటువంటి సంబంధం ఉండదన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే మాఫీ రైతులకు ఖాతాలో నేరుగా ఖాతాలో జమ చేయబడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యానాల దామోదర్‌రెడ్డి, నాయకులు మెరుగు యాదగిరి, పైళ్ల చిన్న వెంకట్‌రెడ్డి, భూముడు వెంకట్‌రెడ్డి, మేర్లకంటి శ్రీని వాస్, ప్రభాకర్‌రెడ్డి, బుష్పాక రమేష్, యా దయ్య, భిక్షం, వీరస్వామి, నర్సింహ, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 బ్యాచ్‌కు పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తవుటం భిక్షపతి, వెంకయ్య, నరహరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006–07 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పంచమ వార్షిక వేడుకలు సోమవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవ రపు సత్తయ్య–వెంకటమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్, ప్రధానకార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయసతీష్, శ్రీధర్‌బాబు, శైలజభాస్కర్, ఎండి.బాబాషరీఫ్, భాస్కర్‌గుప్త, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి పాల్గొన్నారు.


హోమంలో పాల్గొన్న భక్తులు

బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

భువనగిరి : నిరుద్యోగుల సమస్యలను పరిష్కంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ వద్ద ధర్నా చేస్తున్న బీజేవైఎం కార్యకర్తల పై పోలీసులు దాడులు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మ దహ నం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. నిరుద్యోగుల కోసం పోరాటం చేయడంతో భాగంగా నిర్వహించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్లనర్సింగ్‌రావు,సుర్వి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠ,పట్టణ ప్రధాన కార్యదర్శు ప్రవీణ్, మల్లీకార్జున్, శ్రీధర్, రావుల సంతోష్, మహేందర్, కృష్ణ, స్వామి, రాఘవేంద్ర, శివకుమార్, మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెం గ్రామంలో విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బద్దం యాదిరెడ్డి చెందిన ఎద్దును ఆదివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్ద మేపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది.

అడ్డగూడూరు : విద్యుదాఘాతంతో ఎద్దులు మృతి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు కప్పల వెంకన్నకు చెందిన కాడి ఎద్దును మేపుతుండగా సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తగిలి అక్కడిక్కడే మృతి చెందింది.

పాలడుగు పాల సంఘం చైర్మన్‌గా మహేష్

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ పాల సంఘం ఎన్నికను సోమవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా ముక్కెర్ల మహేష్‌ను, డైరెక్టర్లుగా వల్లపు వెంకటేష్, ముప్పిడి మల్లేష్‌లను ఎన్నుకున్నారు.

ధర్మోజిగూడెం పాల సంఘం ఎన్నిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామ పాల సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా సామిడి అంజిరెడ్డి, డైరెక్టర్లుగా యముడాల రాములమ్మ, జువ్వి నర్సింహ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా చెరుకు మహేందర్ వ్యవహరించారు.

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలోని మదర్ డెయిరీ ఎన్నికను సోమవారం నిర్వహించారు. చైర్మన్‌గా చిరబోయిన రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గీతా సెల్ మండల కో కన్వీనర్‌గా కృష్ణా గౌడ్

బొమ్మలరామారం : బీజేపీ ఓబీసీ మోర్చా గీతా సెల్ మండల కో కన్వీనర్‌గా మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిరుమల కృష్ణా గౌడ్‌ను నియామకమయ్యారు. సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ నియమాకం పత్రం అందజేశారు.

దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయాలి

గుండాల : వచ్చే నెల 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించనున్న దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యాసగల్ల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా రజత ఉత్సవాలకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రమోద్, నత్తి యాదగిరి, ఎ.అంజయ్య, ప్రవీణ్, భాను, ఎల్లయ్య, చింటు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : వచ్చే నెల 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దండోరా సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్ , సంఘం నాయకులు బందెల శ్రీను, రాంపాక రాములు, కూరెళ్ల రాజశేఖర్, కరుణాకర్, వినోద్, కూరెళ్ల ప్రశాంత్, సాయి, గణేష్, రాజు, నవీన్ పాల్గొన్నారు.

కోళ్ల ఫారం మూసి వేయించాలి

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో సమీపంలో ఉన్న కోళ్ల ఫారం మూసివేయించాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎల్.రమేష్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సూదగాని పాండు, బత్తిని తిరుమలేష్,గ్రామస్తులు బత్తిని గోపాల్, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


భూదాన్‌పోచంపల్లి : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


సంస్థాన్ నారాయణపురంలో..

భూదాన్‌పోచంపల్లి : రూ. 2 లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని కేబినెట్ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని కనుముకుల గ్రా మంలో కాంగ్రెస్ నాయకుడు కూసుకుంట్ల కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాక రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా దేశ్‌ముఖి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు దాసర్ల జంగయ్య, గుండాల రాజారాం , జక్కలి శంకర్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తామని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి కేవలం 6 నెలల్లో అమలు చేసి చూపారన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, నాయకులు కొట్టం కరుణాకర్‌రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశం, వెంకటేశ్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, దుద్యాల బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పంట రుణాలు మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోద తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టకోల హన్మంతు గౌడ్, ముద్దసాని సిద్దులు, పైళ్ళ దామోదర్‌రెడ్డి, జన్నాయికోడె యుగంధర్, నాగం లక్ష్మారెడ్డి, నోముల యాదగిరి, కోరె మల్లేశం, కానుకుంట్ల యాదగిరి, రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : రుణ మాఫీ అమలుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా టేకుల సోమారం, వెల్వర్తి లో ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎలిమినేటి సత్యనారాయణ, గుండు జగన్ రెడ్డి, చెట్టియ్య, శ్రీరాములు, పాండు, వంశీ, బట్టు రాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి మండలి తీర్మాణం చేయండంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, భాలకృష్ణ, నర్సింహ, అక్బర్‌అలీ, మాదవరెడ్డి, నర్సింహ, చంద్రారెడ్డి, యాదయ్య, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

బీబీనగర్: రుణమాఫీ అమలుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని రాఘవాపురం, కొండమడుగు, జియాపల్లి గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాట్నోళ్ల శ్యామ్‌గౌడ్, కడెం రాజేష్, మన్నె బాల్‌రాజు, రాజేశ్వర్, ఆగమయ్యగౌడ్, సంజీవరెడ్డి, దేశం శ్రీను, ముత్యాలు, గోపాల్ పలువురు నాయరకులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో వసతులు కల్పించాలని ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు

భువనగిరి రూరల్ : పట్టణంలోని సింగన్నగూడెంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో వసతులు కల్పించి లబ్ధిదారులు ఇళ్ల తాళాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో పాటు పలువురు నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బల్‌రాం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బట్టు రాంచంద్ర య్య, ఏశాల అశోక్, బల్‌రాం, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, రహీం, పెంట నర్సింహ, పెంట రితీష్, సూరజ్, సైదులు, సుభాష్, చేగూరి సుధాకర్, కొత్త సత్యం, శివశంకర్, ప్రవీణ్, మంజుల, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

మోత్కూరు : విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువు, క్రీడల కోసం కేటాయించాలే కానీ మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్‌హెచ్‌ఓ ఎ.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసునూరి వీరేశం డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య భవనంలో సంఘం సభ్యులతో కలిసి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల కుమార్, పట్టణ అధ్యక్షులు అయిత వెంకటేష్, ప్రకాష్, సత్యం, అంజయ్య, శ్రీనివాస్, ఉపేందర్, అశోక్, మల్లేష్, నాగరాజు, నాగయ్య, సందీప్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం


ట్రిబుల్‌ఆర్ బాధిత రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శేఖర్ రెడ్డి

వలిగొండ : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రిబుల్‌ఆర్ బాధితులకు న్యాయమైన నష్టపరిహారం అందుతుందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రెడ్లరేపాకలోని రైతు వేదికలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడింతల నష్ట పరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. కాగా బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. నష్ట పరిహారం విషయంలో రైతుల అభిప్రాయాన్ని కలెక్టర్ కు నివేదిక అందజేసి రైతులకు న్యాయమైన నష్ట పరిహారం అందేవిధంగా ప్రయత్నం చేస్తానని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ శర్మ, తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ సర్వేయర్ వెంకటయ్య, ఆర్ఐ మనోహర్ , మండల సర్వేయర్ వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట రూరల్(ఆలేరు రూరల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు కూలీ సంఘం జాతీయ నాయకుడు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు గడ్డం మంకయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని టీఎన్‌జీఓ భవన్‌లో నిర్వహించిన మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యద ర్శి కేమిడి ఉప్పలయ్య, కిరణ్, పగిడి, బాబు, సావిత్రి, మహేందర్, అంజిబాబు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి


ఇళ్ల స్థలాల్లో బైఠాయించి నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, లబ్ధిదారులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని బొమ్మాయిపల్లిలోని ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టాలు పొందిన లబ్ధిదారులతో ఇళ్ల స్థలాల వద్ద నిరసన తెలిపారు. పట్టాలు పొందిన లబ్ధిదారులకు ప్లాట్లు పంపిణీ చేయకపోవడంతో సీపీఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి చింతల పెంటయ్య, షర్ఫుద్దీన్, దొడ్డి బాలయ్య, పోషాలు, చింతల కృష్ణ, కవాడి ఎల్లమ్మ, పార్వతి, శారద ఉన్నారు.

వెంకటేశ్‌కు నివాళి

బీబీనగర్: మండ కేంద్రానికి చెందిన సీపీఎం నాయకుడు టంటం వెంకటేశ్(45) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటేశ్ మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివా ళులర్పి ంచారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ కొండమడుగు నర్సింహ, అనురాధ, మల్లేశం, పాండు, నర్సింహ, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీరాములు ఉన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుషిపాక గణేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్‌లు సోమవారం డీఈఓ కె.నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హన్మంతు కే జెండగేకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట సంఘం అధ్యక్షులు పరశురాములు, కమల్‌నాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు ఎంఈఓకు వినతిపత్రం అందజేశా రు. కార్యక్రమంలో శంకర్ శివ, స్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అనుమతులు లేకుండానే పుస్తకాల విక్రయాలు చేపడుతున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మోదీరాందేవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొండె కోటేశ్వరిలు డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలను సందర్శించారు. అనుమతు లేకుండా పుస్తకాలు విక్రయిస్తుండంపై పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు కుర్చీలు విరగొట్టారు. పాఠశాల యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడకు చేరుకుని విద్యార్థి సంఘం నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఉర్సు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో ఆదివారం రాత్రి హజ్రత్ సయ్యద్ ఇబ్రహీంషా ఖాద్రి రహ్మతుల్లా అలైహి దర్గా ఉర్సు ప్రారంభమైంది. సయ్యద్ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలోల్లో భాగంగా గ్రామంలో గంధం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సయ్యద్ ఇబ్రహీంషా ఖాద్రి సమాధిని పూలతో అలంకరించి, చాదర్ కట్టి ఫాతిహా, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం రాత్రి చిరాగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు ఇబ్రహీం, అక్బర్, అజ్గర్, రహీం, షరీఫ్, వెంకట్‌రెడ్డి, నాంపల్లి రాంరెడ్డి, మునుకుంట్ల నరేశ్, తాశ్వన్‌రెడ్డి, రవి, జావిద్, సలీం, చాంద్‌పాష, ఉస్మాన్, గౌస్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

భువనగిరిటౌన్ : ఆసరా పింఛన్ నుంచి ఇంటి, నల్లా పన్ను కట్ చేసుకుంటున్న మోటకొండూర్ మండలం అమ్మనబోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి సీస అశోక్‌పై సోమవారం పలువురు ఆసరా పింఛన్‌దారులు సోమవారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు ఫిర్యాదు చేశారు. ప్రతి నెల పింఛన్ ఇచ్చే సమయంలో పోస్టాఫీస్ వద్ద కూ ర్చొని వచ్చిన పింఛన్‌లో సగాన్ని పన్ను కింద కట్ చేసుకుంటున్నాడని వాపోయారు. వినతి పత్రం అందజేసిన వారిలో బైరపాక స్వామి, క్యాసగళ్ల స్వామి, చంద్రశేఖర్, కరుణాకర్, శ్రీకాంత్ ఉన్నారు.

క్లుప్తంగా

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

యాదగిరిగుట్ట: వానాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలను సెట్‌బ్యాక్ చేసుకోవాలి


కొలతలు వేస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

చౌటుప్పల్ : చిన్నకొండూరు రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు వేగం పెంచారు. జాతీయ రహదారి నుంచి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వరకు సోమవారం కొలతలు వేసి హద్దులు నిర్ణయించారు. నిర్మాణాలను వారం రోజుల్లో సెట్‌బ్యాక్ చేసుకోవాలని, లేనిపక్షంలో తామే రంగంలోకి దిగుతామని ఆర్‌అండ్‌బీ డీఈ షహనాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పేర్కొన్నారు. కొలతలు తీసుకుంటున్న సమయంలో కొందరు భవన యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అలాగే రోడ్డు విస్తరణపై ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రజలను సమన్వయం చేసుకుని రోడ్డు విస్తరణ చేపట్టాలన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

రామన్నపేట : మునిపంపుల గ్రామంలో ధ్వంసమైన అంతర్గత రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సోమవారం మునిపంపుల గ్రామంలో గుంతలమయంగా మారి వర్షపునీరు నిలిచిన రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యురాలు జంపాల అండాలు, నాయకులు తొలుపునూరి శ్రీనివాస్, తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, నర్సింహ, ఎండీ మైనొద్దీన్, నోముల రమేష్, బూడిద భిక్షం, భాషయ్య, గంటెపాక శివకుమార్, శేఖర్, పోగుల ఉపేందర్, బొడ్డుపల్లి సంధ్య పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, మోత్కూరు పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాపోలు సుదర్శన్ రూ. లక్ష విరాళాన్ని సోమవారం ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, సుగుణమ్మ, భార్య వాసవి, రేవంత్ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మిర్యాల దామోదర్, ప్రవీణ్, రాజమాత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బీమగాని రంజిత్ గౌడ్ జ్ఞాపకార్థం సోమవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన మిత్రులు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, భోజనం ప్లేట్లు, వాటర్ బాటిళ్లు పంఇణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీపాద రమేష్, దమయంతి, శోభ పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

రామన్నపేట : దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేటలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 30,31 తేదీల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, గిరిక లింగస్వామి, మంగ శ్రీను, బాషమల్ల యాదయ్య, తిరుమల్‌రెడ్డి, పున్న శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ధర్నా

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య ,జిల్లా నాయకురాలు చెర్కు వసంత, వరమ్మ, కొంత భూలక్ష్మీ, జె రమ,లక్ష్మీ, లలిత, కష్ణ , సుభద్ర, అంజమ్మ పాల్గొన్నారు.